నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్

నారాయణపేట

బుధవారం 15 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 15, 2023

MAHABUBNAGAR NARAYANPET

పేజీలు : 12 PAGES


- బీఆర్ఎస్ నేతలపై అకారణంగా దాడి
- ప్రచారం నిర్వహిస్తున్న శ్రేణులపై తెగబడిన హస్తం పార్టీ నాయకులు
- సర్జఖాన్‌పేట్‌లో ఇరువర్గాల తోపులాట
- కోస్గి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా
- రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు
- ఈ సమయంలోనే రాళ్లతో దాడి
- రెండు కార్ల అద్దాలు ధ్వంసం, బీఆర్ఎస్ నాయకులకు గాయాలు
- ఓటమి భయంతోనే దాడులు : ఎమ్మెల్యే పట్నం



దాడిలో ధ్వంసమైన బీఆర్ఎస్ నేత కారు అద్దాలు

# కాంగ్రెస్ గూండాగిరి

వివరాలు 11లో..



కోస్గిలో జరిగిన దాడిలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తలకు చికిత్స చేస్తున్న వైద్యులు

కాంగ్రెస్ నేతల గూండాగిరి రోజురోజుకూ పెట్రేగిపోతున్నది. నిత్యం ఎక్కడో ఒకచోట బీఆర్ఎస్ అభ్యర్థులు, ప్రచారం చేస్తున్న గులాబీ పార్టీ నేతలపై దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం పోటీకూడా ఇవ్వలేమని భావించిన కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. కోస్గి మండలంలోని సర్జఖాన్‌పేట్ గ్రామంలో ఉప్పల్ నియోజకర్గంలోని సోమశేఖర్‌రెడ్డి అనుచరులు 30 మంది మంగళవారం ప్రచారం చేసేందుకు వచ్చారు. అయితే, కాంగ్రెస్ గ్రామ సర్పంచ్, ఆయన అనుచరులు ప్రచార వాహనాలపై రాళ్లతో దాడి చేశారు. కారు అద్దాలు పగిలిపోగా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కోస్గి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తుండగా.. కాంగ్రెస్ నాయకులు ముప్పేట రాళ్ల దాడికి పాల్పడ్డారు. దీంతో పలువురు నేతలకు గాయాలయ్యాయి. ఓటమి భయంతోనే రేవంత్‌రెడ్డి వర్గీయులు దాడులకు దిగినట్లు ఎమ్మెల్యే పట్నం తెలిపారు.

*- కోస్గి, నవంబర్ 14*



తెలుగుగూడెంలో బైక్‌ర్యాలీలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# ఆపద్బాంధవుడిలా ఆదుకుంటా..

- ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీలకతీతంగా సాయం చేస్తా..
- కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే..
- నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వివరాలు 12లో..



ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్ నియోజక వర్గంలోని హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో మహిళలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేసి అందులోని అంశాలను వివరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద, కూతురు శ్రీహిత



మూసాపేట మండలం నందిపేట గ్రామంలో ప్రచారం చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల



ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామంలో వృద్ధురాలికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరణ్‌రెడ్డి



మక్తల్ నియోజకవర్గం కృష్ణలో కూరగాయలు అమ్ముతూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి చిట్టెం సుచరితారెడ్డి



నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళకు మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి

- ఎన్నికల ప్రచారంలో నేతల ఫ్యామిలీలు
- పతుల కోసం సతులు, బంధువుల క్యాంపేయిన్
- బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థులకు మద్దతుగా రంగంలోకి..
- పల్లె, పట్నం జనంతో మమేకం
- ప్రతి గడపనూ సందర్శిస్తూ.. ప్రజల ఓట్లను అభ్యర్థిస్తూ..
- సెగ్మెంట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు

8 & 9

# సకుటుంబ సమేతంగా..

అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకున్నది. నామినేషన్లు వేసిన అభ్యర్థుల ప్రచారం ఊపందుకున్నది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. మద్దతుగా సకుటుంబ సపరివార సమేతంగా ఆయా సెగ్మెంట్లలోని క్యాంపేయిన్లలో విస్తృతంగా పాల్గొంటున్నారు. పతుల కోసం సతులు.. ఫ్యామిలీ మెంబర్స్ ప్రచారంలో దూకుడు పెంచారు. పాలమూరులో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భార్య శారద, కూతుళ్లు శ్రీహిత, శ్రీహర్షిత, జడ్చర్లలో లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి, దేవరకద్రలో ఆల సతీమణి మంజుల, కూతురు ప్రీతి, నారాయణపేటలో రాజేందర్‌రెడ్డి భార్య స్వాతిరెడ్డి, మక్తల్ సెగ్మెంట్‌లో చిట్టెం సతీమణి సుచరితారెడ్డి, కుమారుడు చాణక్యారెడ్డితోపాటు కుటుంబ సభ్యులు ఓటర్లతో కలిసిపోతున్నారు. గెలుపే లక్ష్యంగా నిత్యం పల్లె, పట్నం అన్న తేడా లేకుండా చేరుతున్నారు. గడపగడపనూ సందర్శించి.. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని జనానికి వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

*- మహబూబ్‌నగర్/జడ్చర్ల/మూసాపేట/నారాయణపేట/ఊట్కూర్, నవంబర్ 14*